# పాండవులు - అయిదూళ్ళు

పిల్లలూ, పాండవులు సంధి ప్రయత్నం చేసే కాలంలో దుర్యోధనుడిని ఐదు ఊళ్ళు ఇస్తే చాలు అని అడుగుతారు. గుర్తు ఉందా మీకు ? అయితే ఆ ఊర్ల పేర్లు చెప్పండి చూద్దాం.

గుర్తు రావటం లేదా...సరే అయితే , నేను చెపుతాను

- కుశ స్థలము
- వృక స్థలము
- వాసంతి
- వారణావతము
- ఏదయినా వేరే ఒక ఊరు

అయితే ఇవి ఆంధ్ర మహాభారతంలో చెప్పబడిన పేర్లు మాత్రమే అని, సంస్కృత భారతంలోని ఊర్ల పేర్లు వేరే అని పెద్ద వారు చెపుతారు. మరి సంస్కృత భారతంలోని ఊర్ల పేర్లు చూద్దామా...అవి

- అవి స్థలం
- వృక స్థలం
- మాకన్ది
- వారణావతము
- ఏదయినా వేరే ఒక ఊరు

కొంత మంది అవిస్థలంగా చెప్పబడిన ఊరే కుశస్థలం అని, అదే ఇంద్రప్రస్థం అని చెపుతారు. అది ఎంత మటుకు నిజమో తెలియదు.

అదర్రా పిల్లలూ , పాండవులు - అయిదూళ్ళ కథ

Keywords: pAnDavulu, ayidooLLu, aidu oorlu, aidu ooLLu, duryOdhanuDu, kuSa sthalamu, vRka sthalamu, vAsanti, vAraNAvatamu,Edayinaa vErE oka ooru, Andhra mahAbhaaratam, avi sthalam , vRka sthalam, mAkan&di, vAraNAvatamu, Edayinaa vErE oka ooru

# చంద్రుడు - అమావాస్య - అమావాస్య పేరు

చంద్రుడికి స్వతఃసిద్ధమయిన తేజస్సు లేకపోవడంచేత, భూమి లాగానే సూర్యుడి కిరణాల వల్ల ప్రకాశవంతం అవుతూంటాడు. చంద్రుడు భూమి చుట్టూ, తన చుట్టూ తానే తిరుగుతూ ఉండటం చేత , చంద్రుడిలో ప్రకాశవంతంగా ఉండే భాగం అన్ని సమయాలలో కనపడదు. మనకు కనపడే వెలుతురు భాగాన్ని అనుసరించి చంద్రబింబం మనకి ఒకప్పుడు చిన్నదిగా, పెద్దదిగా కనపడుతూ ఉంటుంది. ఒక్కోసారి అసలు కనపడదు కూడా. ఈ కనపడకుండా ఉండే రోజులని అమావాస్య రోజులు అంటారు అన్న మాట.

చంద్రుడి ఎనిమిది రూపములు ఈ క్రింది విధంగా ఉన్నాయి

- అమావాస్య
- పూర్ణిమ
- శుద్ధ తదియ
- బహుళ తదియ
- శుద్ధ అష్టమి
- బహుళాష్టమి
- శుద్ధ ద్వాదశి
- బహుళ ద్వాదశి

అమావాస్య మొదలు 4 రోజులకి చంద్రబింబంలో నాలుగో వంతు కనపడుతుంది - ఇది శుద్ధ తదియ పోయి చవితి జరుగుతున్న కాలం

చంద్రబింబం సరిసగం కనపడుతూ ఉన్నప్పుడు, శుద్ధ సప్తమి గడిచి అష్టమి జరుగుతున్న కాలం

చంద్రబింబం పూర్ణంగా కనపడుతూ ఉన్నప్పుడు పూర్ణిమ తిథి అన్న మాట.

ఇక పూర్ణిమ తిథి నుంచి కృష్ణ పక్షం మొదలు అయ్యి - చంద్రుని కళాకాంతులు తగ్గుతూ అమావాస్య రోజులు వస్తాయి అన్నమాట.

ఇక్కడ ఒక చిన్న కథ చెప్పుకోవాలి - అసలు అమావాస్యకి ఆ పేరు ఎలా వచ్చింది అంటే

"అమావసువు" అనే ఒక పితృదేవత ఉండేవాడు. అతనికి ఇంద్రియ నిగ్రహం చాలా ఎక్కువ. "అచ్ఛోద" అనే ఒక ఆవిడ ఈ అమావసువుని ప్రేమించి, ఇతనిని లోబరుచుకోవాలి అని ప్రయత్నిస్తే , అది వ్యర్థం అయ్యింది. అమావసువు ఆమెని నిరాకరించి పంపించేసాడు.

ఈ సంగతి ఇతర పితృదేవతలకి తెలిసి, అతని నిగ్రహ శక్తికి మెచ్చి, అతడు "అచ్ఛోద"ని నిరాకరించిన దినం తమకు సుదినము అని నిశ్చయించుకుని అమావసువు పేరు శాశ్వతంగా నిలిచి ఉండాలి అని , ఆ రోజుకి "అమావాస్య" అని నామకరణం చేశారు.

అందుకని అమావాస్య , పితృదేవతలకి అత్యంత ఇష్టమయిన రోజు అయ్యింది అన్న మాట.

మరి "అచ్ఛోద"ని ఏం చేశారు అనుకుంటున్నారా? - ఆమెని మానవ లోకంలో "మత్స్యగంధి" గా పుట్టమని శపించారు. మత్స్యగంధి ఎవరో తెలుసు కదా - సత్యవతి అనే పేరు కల జాలరి పిల్ల.

ఈమెకి పరాశర మహర్షిద్వారా వ్యాస మహాముని కలిగాడు. తరువాత ఈమెని భీష్ముడి తండ్రి శంతనుడు పెళ్ళి చేసుకుని చిత్రాంగదుడిని, విచిత్రవీర్యుడిని కని మన మహాభారతానికి పునాది రాళ్ళు వేసారు అన్నమాట.

అదర్రా పిల్లలూ , చంద్రుడు - అమావాస్య - అమావాస్య పేరు కథ


## Keywords:

- amAvAsya
- pUrNima
- Suddha tadiya
- bahuLa tadiya
- Suddha ashTami
- bahuLAshTami
- Suddha dwAdaSi
- bahuLa dwAdaSi
- amAvasuvu
- AchChOda
- Satyavati
- SantanuDu
- Vichitra vIryuDu
- chitrAngaduDu
- bhIshmuDu
- pitru dEvatalu

# అష్టదిక్పాలకులు

- తూర్పు - ఇంద్రుడు
- ఆగ్నేయం - అగ్నిదేవుడు
- దక్షిణం - యముడు
- నైరృతి మూల - నిరృతి
- పశ్చిమం - వరుణుడు
- వాయువ్యం - వాయువు
- ఉత్తరం - కుబేరుడు
- ఈశాన్యం - ఈశానుడు

అష్టదిక్పాలకులు నివాసం ఉండే నగరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

- ఇంద్రుడు - అమరావతి
- అగ్ని - తేజోవతి
- యముడు - సంయమని
- నిరృతి - కృష్ణగమన
- వరుణుడు - శ్రద్ధావతి
- వాయుదేవుడు - గంధవతి
- కుబేరుడు - అలకాపురి
- ఈశానుడు - కైలాసం

## అష్టదిక్పాలకుల భార్యల పేర్లు

- ఇంద్రుడు - శచి
- అగ్ని - స్వాహా
- యముడు - శ్యామల
- నిరృతి - దీర్ఘాదేవి
- వరుణుడు - కాళిక
- వాయుదేవుడు - అంజన
- కుబేరుడు - చిత్రరేఖి
- ఈశానుడు - పార్వతి

## అష్టదిక్పాలకుల వాహనాలు

- ఇంద్రుడు - ఐరావతం
- అగ్ని - తగరు
- యముడు - దున్నపోతు
- నిరృతి - నరుడు
- వరుణుడు - మొసలి
- వాయుదేవుడు - జింక, దుప్పి
- కుబేరుడు - అశ్వం
- ఈశానుడు - నంది

# అష్టదిక్పాలకుల ఆయుధాలు

- ఇంద్రుడు - వజ్రాయుధం
- అగ్ని - శక్తి
- యముడు - దండ
- నిరృతి - కుంతం
- వరుణుడు - పాశం
- వాయుదేవుడు - ధ్వజం
- కుబేరుడు - కృపాణం, కత్తి
- ఈశానుడు - త్రిశూలం

keywords:
ashTadikpAlakulu
toorpu - indruDu
aagnEyam - agnidEvuDu
dakshiNam - yamuDu
nairRti moola - nirRti
paSchimam - varuNuDu
vaayuvyam - vaayuvu
uttaram - kubEruDu
eeSAnyam - eeSAnuDu
nagarAlu
amarAvati
tEjOvati
sam yamani
kRshNagamana
SraddhAvati
gandhavati
alakaapuri
kailaasam
bhAryala pErlu
Sachi
swaahaa
SyAmala

**deerghAdEvi**
**kaaLika**
**anjana**
**chitrarEkhi**
**pArvati**
**vaahanAlu**
**airAvatam**
**tagaru**
**dunnapOtu**
**naruDu**
**mosali**
**jinka, duppi**
**aSwam**
**nandi**
**aayudhaalu**
**vajrAyudham**
**Sakti**
**danDa**
**kuntam**
**pASam**
**dhwajam**
**kRpANam, katti**
**triSUlam**